This Question Paper consists of 32 questions and 8 printed pages.

Roll No. | | | | | | | | | | | | |

Code No. 62/S/N/T

Set - A

# TELUGU

# తెలుగు

# (205)

Day and Date of Examination ____________________

Signature of Invigilators 1. ____________________

2. ____________________

సూచనలు :

1. అభ్యర్థి తన రోల్ నంబరు ప్రశ్నాపత్రంలోని తొలి పుటపై వేయాలి.
2. ప్రశ్నపత్రంలోని మొత్తం పుటల సంఖ్య, ప్రశ్నపత్రం తొలిపుట పై భాగంలో పుటల సంఖ్యతో సరిపోయిందో లేదో సరిచూచుకోవాలి. ప్రశ్నలు వరుస క్రమంలో ఉన్నది, లేనిది కూడ సరిచూచుకొనవలెను.
3. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలలో ప్రతి ప్రశ్నకు **A, B, C, D** అనే నాలుగు జవాబులున్నాయి. సరైన సమాధానం గుర్తించి, మీకిచ్చిన సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సంక్షిప్త **(ఆబ్జెక్టివ్)** ప్రశ్నలకు వేరుగా సమయాన్ని కేటాయించలేదు. అన్ని ప్రశ్నలకు నిర్ణీత గడువు లోపల జవాబులు వ్రాయాలి.
5. సమాధానాల పుస్తకంలో ఎటువంటి గుర్తులు, సంజ్ఞలు, రోలు నంబరు వేయరాదు. దీన్ని అతిక్రమించిన వాళ్లు అనర్హులుగా గుర్తింపబడతారు.
6. ప్రశ్నపత్రం యొక్క కోడ్ నెం. **Code No. 62/S/N/T-A** సమాధాన పత్రం మీద రాయాలి.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

# TELUGU

# తెలుగు

# (205)

సమయం : 3 గంటలు | గరిష్ఠ మార్కులు: 100

**గమనిక:**

1. అన్ని ప్రశ్నలకు జవాబులు రాయండి.
2. ప్రతి ప్రశ్నకు మార్కులు సూచింపబడ్డాయి.
3. నిర్దేశిత సమయంలోనే జవాబులు వ్రాయాలి.

---

బహుళైచ్ఛిక ప్రశ్నలు. వీటి సమాధానాలు మీ సమాధాన పుస్తకంలో రాయండి. **10 x 1 = 10 మా.**

**1.** సుమతి శతకం రచించిన కవి ఎవరు ?

(A) వేమన (B) బద్దెన

(C) మారన (D) భర్తృహరి

**2.** 'నిలుపరా నీ జాతి నిండు గౌరవం' అన్న కవి :

(A) గురజాడ (B) గిడుగు

(C) జాషువా (D) రాయప్రోలు

**3.** స్వంత లాభం ......

(A) కొంత మానుకోవాలి (B) కొంత పెంచుకోవాలి

(C) ఇతరులకు ఉపయోగించాలి (D) కొంత కూడా చేయరాదు

**4.** 'దేశమంటే మనుషులోయ్' అన్నవారు

(A) గురజాడ (B) కందుకూరి

(C) దాశరథి (D) సి. నారాయణ రెడ్డి

**5.** భిన్నత్వంలో ఉండవలసింది

(A) సమగ్రత్వం (B) ఏకత్వం

(C) సమత్వం (D) అనేకత్వం



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

6. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ 37 వ వార్షిక సమావేశం ఎక్కడ జరిగింది ?

(A) ఢిల్లీ
(B) కోల్‌కత్తా
(C) పూనా
(D) ముంబయ్

7. శాస్త్రి దృష్టి కలవాడు ఈ క్రింది విషయాలలో దేన్ని అన్వేషిస్తాడు ?

(A) శాస్త్రం
(B) అనుభవం
(C) జ్ఞానం
(D) సత్యం

8. ముత్యాల కోవ అంటే

(A) ముత్యాల చిప్ప
(B) ముత్యాల దండ
(C) ముత్యాల వరుస
(D) ముత్యాలు

9. 'రుధిరం' అంటే

(A) నెత్తురు
(B) ఉదకం
(C) మేఘం
(D) బిందువు

10. పానుగంటి వారి దృష్టిలో అదృష్టవంతులు

(A) శ్రోతలు
(B) వక్తలు
(C) ప్రాచీనాంధ్రులు
(D) ఆధునికాంధ్రులు

11. పుత్రుడు ఎలా ఉండాలి ? 5

లేదా

జాషువా వర్ణించిన బాపూజీ గురించి వ్రాయండి.

12. ఆంధ్రుల శిల్పకళా చాతుర్యాన్ని వర్ణించండి. 5

లేదా

తాళ్ళపాక వారి వంశాన్ని గురించి వివరించండి.

13. దుర్గాబాయి జైలు జీవితాన్ని గురించి తెలపండి. 4

లేదా

ఆంధ్ర మహిళా సభ' గురించి వివరించండి.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

**14.** గిరిజనుల సంస్కృతి **4**

**లేదా**

మొల్ల రచనా విధానాన్ని గురించి తెలపండి.

**15.** శాస్త్ర దృష్టి ఎందుకు అవసరం ? **4**

**లేదా**

ప్రహ్లాదున్ని హిరణ్యకశిపుడు ఏమని ప్రశ్నించాడు ?

**16.** క్రింది వాటిల్లో ఆరింటికి జవాబులు రాయండి. **6x3=18**

(a) విద్య యొక్క గొప్పదనాన్ని తెలపండి.

(b) "శివతాండవం"

(c) "మొల్ల" ప్రత్యేకత

(d) బోయి భీమన్న

(e) నిద్రిస్తున్న ధరాస్థలిని మేలుకొల్పిన విధమేది ?

(f) తెలుగు విద్యార్థుల సభకు అధ్యక్షులుగా ఎవరిని ఆహ్వానించారు ?

(g) లలిత కళలంటే ఏమిటి ?

(h) జాషువా పొందిన బిరుదులను పేర్కొనండి.

(i) సంస్కృత గ్రంధాలలోని ఛందో ప్రత్యేకత ఎట్టిది.

(j) దుర్గాబాయి చేసిన సాహస కార్యాలను తెల్పండి.

**17.** ఈ క్రింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థ తాత్పర్యాలు వ్రాయండి. **5**

A కొంకక సావధానమతి గూర్చి వినుండిదే, మత్యుమారికై
యుంకువ సేసినాడ వివిధోజ్జ్వలమైన ధనంబు, గాన నీ
శంకరు చాపమెక్కిడిన సత్త్వఘనుండగు వానికిత్తు నీ
పంకజనేత్ర సీత, నరపాలకులార ! నిజంబు సెప్పితిన్.

B పుత్రుల్ నేర్చిన నేర్వకున్న జనకుల్ పోషింతురెల్లప్పుడున్
మిత్రత్వంబున బుద్ధిసెప్పి దురితోన్మేషంబు వారింతురే
శత్రుత్వంబు దలంపరెట్టి యెడ నా సౌజన్య రత్నాకరున్
బుత్రున్ లోక పవిత్రు దండ్రి నెగులుంబొందింప నెట్లోర్చెనో.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

18. మీరు చదివిన నవలలోని "పార్వతీశం" పాత్రను గురించి వివరించండి. 5

**లేదా**

పార్వతీశం వ్యక్తిత్వాన్ని చిత్రించండి.

19. పార్వతీశం ఇంగ్లడు ప్రయాణము. 4

**లేదా**

మద్రాసు రైల్లో పార్వతీశం అనుభవాలు.

20. క్రింది వాటిల్లో రెండింటికి జవాబులు రాయండి. 2x3=6

A. పార్వతీశం తండ్రికి రాసిన ఉత్తరం

B. పార్వతీశానికి స్నేహితుని హితబోధ

C. కొలంబోలో పార్వతీశం ఎవరిని ఆశ్రయించాడు.

21. క్రింది వాటిల్లో ఒక దానికి 10 వాక్యాల జవాబు రాయండి. 3

A. విద్యార్థుల కర్తవ్యము

B. సమాజ మార్పులు - నీ అవగాహన

C. నేటి విద్యార్థుల భవిష్యత్ ఆలోచన

22. క్రింది పద్యానికి భావం రాయండి. 3

A. వినదగు నెవ్వరు సెప్పిన

వినినంతనె వేగపడక వివరింపదగున్

కని కల్ల నిజమా దెలిసిన

మనుజుడె పో నీతిపరుడు మహిలో సుమతీ !

**లేదా**



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

B. క్రింది గద్యం చదివి, దాని క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

శ్రీ దేవులపల్లి రామానుజరావు ఆంధ్ర సారస్వత పరిషత్తును హైద్రాబాదులో స్థాపించారు. ఆంధ్ర సాహిత్య అకాడమీ కార్యదర్శిగా పనిచేసారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కూడ ఉన్నారు.

ప్రశ్నలు :

1. ఆంధ్ర సారస్వత పరిషత్తు ఎక్కడ ఉంది ?
2. రామానుజరావు ఏ సంస్థకు కార్యదర్శిగా పనిచేశారు ?
3. ఏ సంస్థకు అధ్యక్షులుగా పనిచేసారు ?

**23.** (A) క్రింది వాటిల్లో రెంటికి అర్థాలు వివరించి, వాటిని సొంత వాక్యాల్లో ప్రయోగించండి. **2x2=4**

A. సర్దుకు పోవుట
B. మోకరిల్లు
C. గర్వకారణం
D. గగన కుసుమం

**లేదా**

(B) క్రింది వాటిల్లో రెండిని సోదాహరణంగా వివరించండి.

A. అనునాసికాలు
B. వాక్యం
C. నానార్థాలు
D. పరపదం

**24.** ఉపమాలంకారాన్ని ఉదాహరణతో వివరించండి. **2**

**లేదా**

'అతిశయోక్తి అలంకారాన్ని గురించి తెలపండి.

**25.** మత్తేభ పద్యలక్షణాలను తెల్పండి. **3**

'గన్నారన్నియు జెప్పనేర్తురు గదా! గ్రంథార్థముల్ దక్షులై

-- దీనిలో గణాలు గుర్తించి, ఏ పద్యపాదమో యతి, ప్రాసలు గుర్తించి రాయండి.



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

**26.** క్రింది వాటిల్లో రెండు సమాసాలు రాయండి, వివరించండి.

A. సురాసురులు B. బ్రాహ్మీలిపి

C. గగనకుసుమం D. గంగానది

**27.** క్రింది పదాల్లో రెండింటి సంధి విశేషాలు తెల్పండి. **2**

A. రామాలయం B. ముందుండి

C. ప్రభుత్వేతర D. చతురాననుడు

**లేదా**

సి. నారాయణ రెడ్డి "విశ్వంభర" అనే గొప్ప కావ్యాన్ని రచించాడు. ఆ కావ్యం ఆయనకు జ్ఞానపీఠ అవార్డును తెచ్చిపెట్టింది.

పై వాక్యాల్లోని భాషా భాగాలను గుర్తించండి.

**28.** క్రింది వాటిల్లో ఒకదానికి వ్యుత్పత్తి, అర్థం రాయండి. **1**

A. నిర్జరులు B. ద్రుపదాత్మజ

C. ప్రాముఖ్యం D. దాశరథి

**29.** క్రింది పదాలకు ప్రకృతి, వికృతులు రాయండి. **2**

A. భాష B. దవ్వు

C. కుంభము D. వన్నె

**30.** (A) క్రింది వాటిల్లో రెండింటికి నానార్థాలు రాయండి. **2**

A. పురుషోత్తముడు B. ఉత్తరం

C. గుణము D. పంకజము

**లేదా**

(B) క్రింది వాటిల్లో రెండింటికి పర్యాయ పదాలు రాయండి.

A. రవి B. భూపాలుడు

C. వసుమతి D. మీను



UNNATI EDUCATIONS
9899436384, 9654279279

31. మీ పాఠ్యాంశమాధారంగా క్రింది ఖాళీలను పూరించండి. 3

A. సకల దోషంబులకు మూలంబైన లోభంబు ______________.

B. సమాచారం______________ ముడి పదార్థం వంటిది.

C. కోపింపకుమయ్య ________ వింటే.

32. క్రింది పదాలను నిఘంటువు క్రమంలో అమర్చి అర్థాలు రాయండి. 3

A. అలరు

B. కల

C. పండు

D. భూపాలుడు

E. తల


UNNATI EDUCATIONS
9899436384, 9654279279